






మనసాన్పల్లి గ్రామంలో 4 రోజులుగా

# విద్యుత్ కోతలు

- విద్యుత్ సరఫరా లేక ఎండుతున్న పంటలు
- మారుమూల గ్రామమైనందుకు పట్టించుకోని అధికారులు
- రాత్రి,పగలు తేడా లేకుండా విద్యుత్ కోతలు

5 లో..





కొండాపూర్ ప్రజా జ్యోతిః

మండల కేంద్రానికి మారుమూల గ్రామమైన మన్సన్ పల్లి గ్రామంలో గత నాలుగు ఐదు రోజుల నుండి విద్యుత్ సమస్య నెలకొంది. ఎండాకాలం మొదలవడంతో ప్రతి రైతులు పంటలు పండించుకోవడానికి విద్యుత్ తప్పక అవసరం ఉంటుంది. కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియదు ఇప్పుడు పోతుందో తెలియదు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఎందుకుః రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు ఇబ్బంది కాకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని ఓవైపు చెపుతుంటే ప్రభుత్వ ఆదేశాలు పక్కనపెట్టి రైతులను విద్యుత్ అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.



విశ్వంలో గురువుల

# త్యాగం గొప్పది

- స్వయం పరిపాలన దినోత్సవం - జిల్లా కలెక్టర్ జి స్వాతి

నారాయణఖేడ్ మార్చి 13 (ప్రజా జ్యోతి )ః సంగారెడ్డి జిల్లామనుర్ మండలం బెల్లాపూర్ లోని శ్రీ శివ సాయి విద్యాలయంలో శుక్రవారం శ్రీ శివ సాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపు కోవడం తమకెంతో గర్వంగా ఉందని ఒక్కరోజు స్వయం పాలన దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ గ జి స్వాతి అను నన్ను ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సంజీవరెడ్డి ఎంపిక చేయడం గర్వంగా ఉందని తెలిపారు. ఈ ఎంపిక నాలో స్ఫూర్తి నింపిందని సమాజంలో ఉన్నత స్థానంలో అధికారిగ ఎంపిక అయితే ఎంత గౌరవం ఉంటుందో

మిగతా 6లో...



# గందరగోళం వద్దు..
# కావలసినంత గ్యాస్ ఉంది

కలెక్టర్లు,ఎస్.పిలు, పోలీస్ కమిషనర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 13 :

గ్యాస్ సరఫరాపై అపోహలు పడకండి ఎలాంటి భయాందోళనకు గురి కావొద్దుబాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కోరత లేదు అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు చర్యలు కఠినంగా ఉంటాయి.జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చెయండి గ్యాస్ కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతోటే ఈ దుస్థితి నెలకొందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం కలెక్టర్లు,ఎస్.పిలు, పోలీస్ కమిషనర్ల వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు,విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ సంస్థలకు, ఆశ్రమాలకు ప్రాధాన్యతప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీఅమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.

3 లో..



# విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలి

**- పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,పెన్నులు పంపిణీ**

**- తాసిల్దార్ అశోక్**

**కొండాపూర్ ప్రజా జ్యోతి :**
విద్యార్థులు పరీక్షలకు భయపడకుండా కష్టపడి చదివి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి, పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తాసిల్దార్ అశోక్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని గంగారం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను, పెన్నులు పంపిణీ చేశారు. **తాసిల్దార్ అశోక్ మాట్లాడుతూ:**ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమ శిక్షణతో చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చునని అన్నారు. అలాగే పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండాలని, పరీక్ష సమయాన్ని సక్రయంగా వినియోగించుకోవాలన్నారు.




# తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

**మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్**

**తూప్రాన్ ( ప్రజాజ్యోతి) మార్చి 13:**
తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానం సంపాదించిన తొలి మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా తూప్రాన్ పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని మొల్లమాంబ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమెకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బొంది రజిని రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, సంస్కృతంలో వాల్మీకి రచించిన రామాయణాన్ని సాధారణ ప్రజలకు అర్థమయ్యేలా తెలుగులో రచించిన గొప్ప మహిళా కవయిత్రి మొల్లమాంబ అని కొనియాడారు. ఎంతో తక్కువ సమయంలోనే రామాయణాన్ని తెలుగులో రచించి తెలుగు సాహిత్యానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కౌన్సిలర్ కుమ్మరి రాములు మాట్లాడుతూ, మొల్లమాంబ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. అలాగే తూప్రాన్ మండలంలో కుమ్మరి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. మొల్లమాంబ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని యువత మరియు మహిళలను ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో




కౌన్సిలర్లు సమత కాశిరెడ్డి, చెలిమెల ప్రియాంక, జైపాల్ రాథోడ్, జ్యోత్స్న, వేణు, ఐలేష్ యాదవ్, నాయకులు చెలిమెల జయరాములు, మహేష్, ప్రవీణ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# చెవిలో వెంట్రుకలు కేవలం వయసు పెరగడం వల్లే కాదు

**-వాటి వెనుక ఉన్న ప్రయోజనాలివే -అద్భుతం మానవులకు ప్రకృతి ప్రసాదించిన గొప్ప వరం**







**కల్హే ర్.13..మార్చి.ట ప్రజా జ్యోతి:**
ప్రపంచంలో ని ఎక్కువ మంది పురుషులకు వయస్సు పెరిగే కొద్దీ చెవుల్లో వెంట్రుకలు రావడం గమనిస్తూనే ఉంటాం. కొందరు వీటిని అసౌకర్యంగా భావించి తొలగించుకోవడానికి ప్రయత్నిస్తారు. అయితే, జీవశాస్త్ర పరంగా చెవి లోపల , వెలుపల ఉండే ఈ వెంట్రుకలు మన వినికిడి వ్యవస్థను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. సహజమైన ఫిల్టర్ (నతురల్ షిల్డ్ )చెవిలో ఉండే వెంట్రుకలు ఒక సహజమైన రక్షణ కవచంలా పనిచేస్తాయి. గాలిలోని దుమ్ము, ధూళి కణాలు నేరుగా చెవి లోపలికి వెళ్లి కర్ణభేరిని (ఎర్డ్రమ్ ) దెబ్బతీయకుండా ఇవి అడ్డుకుంటాయి. ఇవి ఒక ఫిల్టర్ లాగా పనిచేసి చెవి కాలువను శుభ్రంగా ఉంచుతాయి.. క్రిమి కీటకాల నుండి రక్షణమనం నిద్రిస్తున్నప్పుడు లేదా బయట తిరుగుతున్నప్పుడు చిన్న చిన్న పురుగులు, ఈగలు లేదా దోమలు చెవిలోకి వెళ్లే అవకాశం ఉంటుంది. చెవిలోని వెంట్రుకలు అటువంటి కీటకాలను గుర్తించి, అవి లోపలికి వెళ్లకుండా నిరోధిస్తాయి. వెంట్రుకలు ఉండటం వల్ల కలిగే సెన్సిటివిటీ వల్ల ఏదైనా కీటకం పాకితే మనం వెంటనే గుర్తించగలం. గులిమి (ఇయర్ ష?స్ ) ఉత్పత్తి , నియంత్రణచెవిలోని వెంట్రుకలు 'సెరుమినస్ గ్రంథులతో' (చేరుమీనౌస్ గ్లాండ్స్ ) కలిసి పనిచేస్తాయి. ఇవి చెవిలో జిగురు వంటి గులిమిని ఉత్పత్తి చేయడంలో తోడ్పడతాయి. ఈ గులిమి , వెంట్రుకలు కలిసి బాక్టీరియా, వైరస్ , ఇతర సూక్ష్మజీవుల నుండి చెవిని కాపాడతాయి. గులిమి మరీ లోపలికి వెళ్లి గడ్డకట్టకుండా ఈ వెంట్రుకలు నియంత్రిస్తాయి. ఉష్ణోగ్రత నియంత్రణశరీరంలోని ఇతర భాగాల్లో ఉన్న వెంట్రుకల వలే, చెవి కాలువలో ఉండే సన్నని వెంట్రుకలు (వెళ్ళస్ హెయిర్ ) చెవి లోపల సరైన ఉష్ణోగ్రత ఉండేలా చూస్తాయి. ఇవి బయట ఉన్న చల్లని గాలి చెవిలో దూరకుండా అడ్డుగోడలా ఉంటాయి శాస్త్రజ్ఞుల ప్రకారం చివరి వెంట్రుకలు చిన్న వెంటిలేటర్ల ప్రతి మానవునికి ఉపయోగపడతాయి దీనిపై కొంత అవగాహన కలిగించుకొని ఆ భగవంతుడు ప్రసాదించిన వరాన్ని చెవుకులను వెంట్రుకలను తొలగించాల్సిన వద్దా అని నిర్ణయం ఎవరిది వారికే.

# మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల సమావేశం



**రాయికోడ్ మార్చి 13 (ప్రజా జ్యోతి):**
మండలంలో మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల విద్యాధికారి (ఎంఈఓ) జి. నర్సిములు అధ్యక్షత వహించారు. మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ నర్సిములు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, విద్యార్థుల హాజరు పెంచడం, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, అలాగే ఐ ఎస్ ఎం ఎస్ పోర్టల్‌లో విద్యార్థుల కుల వివరాలను నమోదు చేయడం వంటి అంశాలపై ప్రధానోపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. అలాగే పాఠశాలల పరిశుభ్రత, మిడ్ డే మీల్ నిర్వహణ, విద్యార్థుల అభ్యాస ఫలితాల పెంపు వంటి అంశాలపై చర్చించారు. రాబోయే విద్యా కార్యక్రమాలు, పరీక్షల నిర్వహణ, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల సమస్యలను వివరించగా, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు ఎంఈఓ అందించారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ జీహెచ్ఎం నగేష్, పాంపాడ్ జీహెచ్ఎం సంగీత, హస్నాబాద్ జీహెచ్ఎం శాంతయ్య, రాయికోడ్ ఎంపీపీఎస్ హెచ్ఎం బి. శ్రీనివాస్‌తో పాటు మండలంలోని ఇతర ప్రధానోపాధ్యాయులు మరియు ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ రీసర్వే

**సబ్ కలెక్టర్**

**సిర్గాపూర్ మార్చ్ 13(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలో భూ సమస్యలు పరిష్కరించే దిశగా భూభారతి భూ రీ సర్వే నిర్వహిస్తున్నట్లు ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి శుక్రవారం పేర్కొన్నారు. శుక్రవారం నాడు ఖాజాపూర్ లో భూ రీ సర్వే నిర్వహించారు. ఇందులో స్థానిక రైతులతో భూ సమస్యలపై సమీక్షించారు.



ఆమె మాట్లాడుతూ...కబ్జాలో ఉన్న రైతులను గుర్తించి సర్వే ప్రకారంగా భూహక్కుదారుడిగా రికార్డులో నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఆమెతో పాటు డిప్టి తహసీల్దార్ హేమంత్ కుమార్, డిఎస్పి వెంకట్ రెడ్డి ఉన్నారు.

# కలెక్టర్ను సన్మానించిన టీయూడబ్ల్యూజే బృందం

**మెదక్ ( ప్రజాజ్యోతి ) మార్చి 13 :**
మెదక్ కలెక్టర్ ప్రతిమా సింగ్ ను టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకం గా కలిశారు. శాలువాతో సత్కరించి డైరీ అందజేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు నాగరాజు, యూనియన్ సీనియర్ నాయకులు, జర్నలిస్టులు ఫరూక్ హుస్సేన్, మురళీధర్, ఖయ్యూం, రాజశేఖర్, లక్ష్మినారాయణ, నర్సింలు, అల్లాడి శేఖర్, కృష్ణమూర్తి, ముజీబ్ తదితరులున్నారు.



# కాలం చెల్లిన ఐస్‌క్రీమ్స్ విక్రయం

## తూప్రాన్‌లో మహావీర్ ఐస్‌క్రీమ్ పార్లర్‌పై కేసు



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 13:**
తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద ఉన్న మహావీర్ ఐస్‌క్రీమ్ పార్లర్లో గడువు ముగిసిన ఐస్‌క్రీమ్స్ మరియు ఇతర ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్లు గుర్తించి అధికారులు కేసు నమోదు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు తూప్రాన్ ఎస్ఐ గంగరాజు మరియు ఫుడ్ సేఫ్టీ అధికారి డా. జ్ఞానేశ్వర్ కలిసి ఐస్ క్రీమ్ పార్లర్‌పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీ సమయంలో కాలం చెల్లిన పలు ఆహార పదార్థాలను నిల్వ ఉంచి విక్రయానికి సిద్ధంగా ఉంచినట్లు అధికారులు గుర్తించారు. స్వతంత్ర మధ్యవర్తుల సమక్షంలో పంచనామా నిర్వహించి, గడువు ముగిసిన ఐస్‌క్రీమ్స్ మరియు ఇతర ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై షాపు యజమాని మహావీర్‌పై కేసు నమోదు చేసి, సంబంధిత ఆహార భద్రత చట్టాల ప్రకారం విచారణ ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# పోచమ్మ దేవి ప్రతిష్ట మహోత్సవాలు



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;**
పెద్ద శంకరంపేట పట్టణ శివారులోని తిరుమలాపూర్ లో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవి అమ్మవారి ప్రతిష్ఠ మహోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ఆలయ ప్రాంగణంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య నిధి రక్షాబంధనం రుత్విక్ వరణం యాగశాల ప్రవేశం తదితర ప్రత్యేక పూజలు వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారాలతో నిర్వహించారు. ప్రత్యేకంగా హోమం ఆవాహిత దేవత హవనములు జలాధివాసం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 14వ తేదీన గణపతి పూజ తదితర కార్యక్రమాలు. ఈనెల 15వ తేదీన అమ్మవారి యంత్ర ప్రతిష్ఠ మహా పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ధర్మకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్తలు విగ్రాశీసుజాత ,విగ్రాశీరాజన్ గౌడ్ అధిక సంఖ్యలో భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# గందరగోళం వద్దు.. కావలసినంత గ్యాస్ ఉంది

## కలెక్టర్లు,ఎస్.పిలు, పోలీస్ కమిషనర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ



**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 13 :**
గ్యాస్ సరఫరాపై అపోహలు వద్దకండి ఎలాంటి భయాందోళనకు గురి కావొద్దుబాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత లేదు అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు చర్యలు కఠినంగా ఉంటాయి.జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చెయండి గ్యాస్ కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతోటే ఈ దుస్థితి నెలకొందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం కలెక్టర్లు,ఎస్.పిలు, పోలీస్ కమిషనర్ల వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు,విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ సంస్థలకు, ఆశ్రమాలకు ప్రాధాన్యతప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీఅమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదా రులు గందరగోళం చెందుతున్న దృష్ట్యా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాల యంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.మెదక్ కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతు న్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు.ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతోపాటుఆసుపత్రిలకు,విద్యాసంస్థలకు,వృద్దాశ్ర మలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుంద న్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలోని బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు.అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు.తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విధంగా ప్రవర్తిస్తే మరిన్ని కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు.పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు.అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని, గృహ వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ .. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలకు అవసరమైన మేరకు గ్యాస్ సిలిండర్ల స్టాక్ అందుబాటు లో ఉందని స్పష్టం చేశారు. ప్రజల గృహ అవసరాలకు సరిపడినన్ని గ్యాస్ సిలిండర్లు అందిస్తామని వివరించారు. గ్యాస్ సిలిండర్ల లభ్యతపై ప్రజలెవరు ఆందోళన చెందవద్దని, ఎట్టి పరిస్థితుల్లో అసత్య వార్తలను నమ్మవద్దని ఆమె ప్రజలను కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్,... జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జిల్లా పౌరసరఫాల అధికారి నిత్యానంద్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సమాఖ్య భవనాలకు సర్పంచ్ శంకుస్థాపన

**-గుంతపల్లి ఆదర్శ గ్రామం లక్ష్యంగా అభివృద్ధి పథంలో ముందుకు**

**-సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి**



కొండాపూర్ ప్రజా జ్యోతి : గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి శుక్రవారం ఎన్ఆర్ఈజీఎస్థు నిధులు 20 లక్షలు ద్వారా రెండు మహిళా సమాఖ్య (డ్వాక్రా) భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. డ్వాక్రా మహిళల సమక్షంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడం తన లక్ష్యమని, గత పది సంవత్సరాలుగా అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నానని తెలిపారు. గ్రామ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ఎప్పటికప్పుడు సహకరిస్తున్నానని చెప్పారు. ప్రజలు ఆశీర్వదించి రెండుసార్లు సర్పంచ్‌గా తమ కుటుంబాన్ని ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా నిలపడానికి నడుము బిగించి పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి లావణ్య, డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ఆర్డర్ బేఖాతరు

# అంబర్‌రెడ్డి రువులో మలినాల డంపు

**- ఎందుకింత కావేరి స్టీల్. ఫ్యాక్టరీ యజమాన్యం నిర్లక్ష్యం- పంట పొలాలు మసిబారుతున్నాయన్న రైతులు**

**- పట్టు సదలించని స్టీల్ ఫ్యాక్టరీ- చర్యల కోసం కోర్టుకు అప్పీలు చేశామన్న తహసిల్దార్**

**- తక్షణ చర్యల కోసం కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలి - బాధితులు మొహమ్మద్ లియాఖత్, వినయ్కుమార్ గౌడ్**



**రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 13:** గత నెల రోజులుగా శంకర పేట మండలం ఖాజాపూర్ స్టీల్ కావేరి ఫ్యాక్టరీలో అక్రమంగా మూడు కుంటలు అంబర్ రెడ్డి చెరువును ఆక్రమించుకొని ఇస్తాను సారంగా రోడ్డు వేసుకొని చెరువు మధ్యలో నుండి కడ్డీలు పాతి టన్నుల కొలది మసి మలినాలను డబ్బులు చేస్తూ చెరువులు కాలుష్యం చేస్తూ చుట్టుపక్కల ఉన్న పంట పొలాలను కూడా కాలుష్యాన్ని గురిచేస్తున్న వైనంపై స్పందించిన శంకరంపేట తాసిల్దార్ మాలతి సంఘటన స్థలాన్ని పరిశీలించి ఫిర్యాదులు నిజమేనని ఆక్రమానాలు నిజమేనని మూడు కుంటల గురించి ఫ్యాక్టరీలో కలుపుకున్న ఆధారాలను పట్టించుకోని ఇరిగేషన్ అధికారులను ఆదేశించడం జరుగుతుందని దానిపై తదుపరి చర్యలకు కోర్టుకు వెళ్లడం జరుగుతుందని ఆమె మీడియా ముఖంగా తెలియజేశారు .అంబరెడ్డి చెరువులో మసీ మలినాల డంపు కల్లారా చూసిన ఆమె గడువులోగా తొలగించాలని ఆదేశించిన ఇంతవరకు రెండు రోజుల మాత్రమే తొలగించినట్టు నటించి మళ్లీ యధావిధిగా కొనసాగుతున్నదని లియాకత్ వినయ్ కుమార్ గౌడ్ తెలిపారు తాసిల్దార్ కు ఫిర్యాదు చేయగా కోర్టులో లాయర్ తో మాట్లాడుతున్నట్టు త్వరలోనే ఫ్యాక్టరీ యజమానిపై కఠిన చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు .కానీ ఇంత అధికార ఒత్తడి జరుగుతున్న ప్రజలు బాధితులు ప్రభుత్వ అధికారులు నిజా నిజాలపై ఒత్తిడి చేస్తున్న ఫ్యాక్టరీ యజమాన్యం మాత్రం మొండిగా తన పని తాను చేసుకోవడం ఇంతవరకు ఎవరికి అర్థం కావడం లేదు అంటున్నారు .దీని వెనుక ఎంత బలమైన శక్తి ఉన్నదా లేక మొండితనంతోనే ఇతరులను ఇబ్బంది పెట్టి తన పని తాను చేసుకోబోతున్నదా అని అర్థం కావడం లేదని ప్రజలు బాధితులు అంటున్నారు .మండల మెజిస్ట్రేట్ అయిన తహసిల్దార్ కూడా పత్రిక ముఖంగా కోర్టుకు తీసుకెళ్తాం అన్న ఇంతవరకు పులుకు పలుకు లేకుండా తన ఫలితాలు చేసుకుంటున్న యజమాన్యం పై ఇప్పటికైనా కలెక్టర్ కార్యాలయం నుండి విచారణ తొందరగా జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.



# రైతులకు తైవాన్ పంపు స్ప్రేయర్లు పంపిణీ



రాయికోడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు తైవాన్ పంపు స్ప్రేయర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సారిక రైతులకు పంపులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంటలపై పురుగుమందులు సమర్థవంతంగా పిచికారీ చేయడానికి ఈ తైవాన్ పంపులు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం పలు పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారి అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభించిన

**నారాయణఖేడ్ శాసనసభ్యులు. డాక్టర్. పి సంజీవరెడ్డి**





**కల్హే ర్. 13. మార్స్ ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైనకల్హేర్ మండలంలోని బీబీపేటలో గ్రామపంచాయతీ అనుగుణంగా నూతనంగా నిర్మించిన ప్రీ ప్రాథమిక విద్యా పాఠశాలను ఎమ్మెల్యే సంజీవరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. పాఠశాల గోడలపై ఆకర్షణీయంగా చిత్రించిన బొమ్మలు, అంకెల చిత్రాలను ఆయన పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిన్నారుల విద్య కోసం ప్రభుత్వం ప్రీ-ప్రైమరీ పాఠశాలలను బలోపేతం చేస్తోందని తెలిపారు. కల్హే ర్ మండల ఎం ఈ ఓ బి.సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరమని ఇలాంటి చిన్నపిల్లలకు చిత్రాల ద్వారా విద్యను అందించడం వలన వారి యొక్క ప్రీ ప్రైమరీ విద్యార్థులకు సృజనాత్మక విద్యాపై అవగాహన మరియు అభిలాష పుట్టుకొస్తుంది వంగ చిత్రాల ద్వారా విద్యా అందించడం జరుగుతుందని తెలిపారు. బిబిపేటలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 10వ తరగతి పరీక్షహాల్ టికెట్లను అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి కల్హేర్ మండల పరిధిలోని బీబీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల హాల్ టికెట్లను శుక్రవారం అందజేశారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన 20 మంది పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సకాలంలో పరీక్షల హాజరై ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఎమ్మెల్యే సూచించారు. స్థానిక బిబిపేట్ గ్రామ సర్పంచ్ బండారి సంతోషమ్మ సాయిలు. గ్రామానికి చెందిన వార్డు సభ్యులు పార్టీ కార్యకర్తలు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం సిబ్బంది అధికారులు నాతాధికారులు పాల్గొన్నారు

# తూప్రాన్ లో పరిశుభ్రతపై ప్రత్యేక డ్రైవ్

**ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో తూప్రాన్‌లో పారిశుధ్య డ్రైవ్**

**మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,నోడల్ అధికారి విశ్వనాథ్ రాజ్**



**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 13:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీలో శుక్రవారం డ్రై డే -- ఫ్రైడే పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని 16 వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా నీటి నిల్వలను తొలగించడం, డ్రైనేజీలను శుభ్రపరచడం, పరిసరాలను పరిశుభ్రం చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, మెప్మ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నోడల్ అధికారి విశ్వనాథ్ రాజ్ తూప్రాన్ మున్సిపాలిటీలోని పలు వార్డులను సందర్శించి పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బందిని నోడల్ అధికారి అభినందించారు. అనంతరం "మన పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత" అని పట్టణ ప్రజలకు సూచిస్తూ అందరూ పరిశుభ్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు.

# వెల్దుర్తి పీఎం శ్రీ పాఠశాల లో టేబుల్ టెన్నిస్ ప్రారంభం

**విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాల అభివృద్ధికి మరో ముందడుగు**



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మార్చి 13:**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టేబుల్ టెన్నిస్ ఆటను గ్రామ సర్పంచ్ ఆదర్శ్ మరియు ఉపసర్పంచ్ శ్రావణ్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ ఆదర్శ్, ఉపసర్పంచ్ శ్రావణ్ మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాలకు ప్రభుత్వం అందించిన నిధులను సద్వినియోగం చేస్తూ యోగ, కరాటే, సంగీతం, స్కౌట్స్ అండ్ గైడ్స్ వంటి కార్యక్రమాలతో పాటు ఇప్పుడు టేబుల్ టెన్నిస్ ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ పాఠశాలలో టేబుల్ టెన్నిస్ ప్రారంభించడం ఆనందదాయకమని, ఈ ఆట ద్వారా విద్యార్థుల శారీరక దారుఢ్యం, మానసిక చురుకుదనం పెరుగుతాయని తెలిపారు. ఈ ఆటలో నైపుణ్యం సంపాదిస్తే జాతీయ స్థాయిలో కూడా పాఠశాలకు గుర్తింపు తీసుకురావచ్చని విద్యార్థులను ప్రోత్సహించారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, నరసింహారెడ్డి, శ్రీనివాసరావు, చార్లెస్, సునీత, రేణుక, రాధిక, ఖదీర్, రాము, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# తోర్నల్ గ్రామం అభివృద్ధి నా లక్ష్యం

**తోర్నల్ సర్పంచ్ సంగమేశ్వర పాటిల్**

**నారాయణఖేడ్ మర్చి 13 (ప్రజా జ్యోతి):**
సంగారెడ్డి జిల్లామనూరు మండలం తోర్నల్ గ్రామం లో గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం గ్రామ పంచాయితీ ముందు చలివేంద్ర కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోర్నల్ నీ ఆదర్శ గ్రామం అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే సహాయ సహకారంతో అభివృద్ధిని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసభ ఉపా సర్పంచ్ వినోద ఆంబోజీ, గ్రామ మాజీ సర్పంచ్ సంగారెడ్డి పాటిల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంగిత , కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్ పాటిల్ గ్రామ వార్డ్ నెంబర్లు స్వరూప , శంకర్,గంగప్ప , మెషిన్, అంగన్వాడీ సునిత, ఆశ వర్కరు లక్ష్మి, ఫిల్డ్ అసిస్టెంట్ కొరారి నర్సింలు, యుత్ లిడర్ కలేద్, గ్రామస్తులు పెద్దలు శివారెడ్డి , నరసింహులు కేకే, విజేందర్ రెడ్డి,హాఫీజ్, శేఖర్, రాజప్ప డీలర్, అర్జున్, విఠల్ రేడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# మనసాన్పల్లి గ్రామంలో 4 రోజులుగా విద్యుత్ కోతలు


**– విద్యుత్ సరఫరా లేక ఎండుతున్న పంటలు- మారుమూల గ్రామమైనందుకు పట్టించుకోని అధికారులు**

**- రాత్రి,పగలు తేడా లేకుండా విద్యుత్ కోతలు**





**కొండాపూర్ ప్రజా జ్యోతిః**
మండల కేంద్రానికి మారుమూల గ్రామమైన మన్సన్ పల్లి గ్రామంలో గత నాలుగు ఐదు రోజుల నుండి విద్యుత్ సమస్య నెలకొంది. ఎండాకాలం మొదలవడంతో ప్రతి రైతులు పంటలు పండించుకోవడానికి విద్యుత్ తప్పక అవసరం ఉంటుంది. కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియదు ఇప్పుడు పోతుందో తెలియదు. **విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఎందుకుః** రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు ఇబ్బంది కాకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని ఓవైపు చెపుతుంటే ప్రభుత్వ ఆదేశాలు పక్కనపెట్టి రైతులను విద్యుత్ అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. విద్యుత్ సమస్య ఆధారాలతో వాట్సాప్ లో పంపిన సమస్య ఎప్పుడు పరిష్కారం అవుతుందో తెలియని స్థితిలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. విద్యుత్ సమస్య పరిష్కారానికి నామమాత్రంగా నాలుగు నిమిషాలు ఇలా వచ్చి అలా వెళ్తారు.ఇకనైనా నిర్లక్ష్యం వేడి రైతుల పంట పొలాలకు గ్రామాల్లో విద్యుత్ కోత ఉండకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# "తూప్రాన్ పట్టణాభివృద్ధికి భారీ నిధుల కేటాయింపు"

**-తూప్రాన్ మున్సిపాలిటీలో కొత్త పాలకవర్గం తొలి సమావేశం-పలు అంశాలకు గ్రీన్ సిగ్నల్**




**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 13:**
తూప్రాన్ మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం తొలి సాధారణ సమావేశం శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బొంది రజిని రవీందర్ గౌడ్ అధ్యక్షతన మరియు మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.
ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు పాల్గొని పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదల తదితర అంశాలపై పలు ముఖ్య తీర్మానాలను ఆమోదించారు.

**సమావేశంలో ఆమోదించిన ముఖ్య నిర్ణయాలు:-**

1. మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న 77 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సేవా కాలాన్ని 01-04-2026 నుంచి 31-03-2027 వరకు పొడిగిస్తూ, వేతనాలు, ఈపీఎఫ్ ఈఎస్ఐ కోసం రూ.1,80,88,752 మంజూరు. 2. మున్సిపల్ పరిధిలో ఎలక్ట్రికల్ విభాగ నిర్వహణకు రూ.12 లక్షలు ఆమోదం. 3. పట్టణంలో ఒక సంవత్సరం పారిశుధ్య నిర్వహణకు రూ.12 లక్షలు కేటాయింపు. 4. స్ట్రీట్ లైట్ల నిర్వహణకు రూ.12 లక్షలు ఆమోదం. 5. శ్రీరామ నవమి ఉత్సవాల నిర్వహణకు రూ.3 లక్షలు మంజూరు. 6. అధికారిక కార్యక్రమాలకు హాజరు కావడానికి- కమిషనర్ వాహనానికి నెలకు రూ.33,000 చొప్పున సంవత్సరానికి రూ.3,96,000- చైర్‌పర్సన్ వాహనానికి నెలకు రూ.33,000 చొప్పున సంవత్సరానికి రూ.3,96,000 ఆమోదం.- నర్సాపూర్ చౌరస్తా ఐలాండ్ అభివృద్ధికి రూ.5 లక్షలు -- పెయింటింగ్, లైటింగ్, గ్రీనరీ ఏర్పాటుకు.

-వాటర్ సప్లై విభాగం మెయింటెనెన్స్‌కు రూ.12 లక్షలు కేటాయింపు.

– మున్సిపల్ కార్యాలయ అవసరాలు, కొనుగోళ్లు మరియు ఫైల్స్ జిరాక్స్ కోసం రూ.5 లక్షలు ఆమోదం.

– కార్యాలయానికి నైట్ వాచ్మెన్ నియామకానికి సంవత్సరానికి రూ.1,20,000 మంజూరు.

– సిబ్బంది ఈపీఎఫ్, ఈఎస్ఐ బిల్ జనరేషన్‌కు సంవత్సరానికి రూ.72,000 కేటాయింపు.

-మున్సిపల్ అభివృద్ధి పనుల జీఎస్టి, ఐటి చలాన్ల ఫైలింగ్‌కు సంవత్సరానికి రూ.96,000 ఆమోదం.

– మున్సిపల్ పరిధిలో 60 పోళ్లకు స్ట్రిప్ లైట్లు ఏర్పాటు కోసం రూ.3 లక్షలు కేటాయింపు.

– కొత్తగా నిర్మించబడే భవనాలకు సెట్‌బ్యాక్స్ తప్పనిసరిగా పాటించాలి అని నిర్ణయం.

– 10వ వార్డు బ్రాహ్మణపల్లిలో వాటర్ ప్లాంట్ రిపేర్‌కు రూ.95,000 ఆమోదం.

– 3వ వార్డులో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు కోసం రూ.3 లక్షలు మంజూరు.

– అన్ని వార్డుల్లో డ్రైనేజ్ మ్యాన్‌హోల్స్ మరమ్మతులకు రూ.12 లక్షలు ఆమోదం.

పైన పేర్కొన్న అన్ని అంశాలకు మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

# విశ్వంలో గురువుల త్యాగం గొప్పది - స్వయం పరిపాలన దినోత్సవం

**జిల్లా కలెక్టర్ జి స్వాతి**



**నారాయణఖేడ్ మార్చి 13 (ప్రజా జ్యోతి ):** సంగారెడ్డి జిల్లామనూర్ మండలశీ బెల్లాపూర్ లోని శ్రీ శివ సాయి విద్యాలయం లో శుక్రవారం శ్రీ శివ సాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపు కోవడం తమకెంతో గర్వంగా ఉందని ఒక్కరోజు స్వయం పాలన దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ గ జి స్వాతి అను నన్ను ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సంజీవరెడ్డి ఎంపిక చేయడం గర్వంగా ఉందని తెలిపారు. ఈ ఎంపిక నాలో స్ఫూర్తి నింపిందని సమాజంలో ఉన్నత స్థానంలో అధికారిగ ఎంపిక అయితే ఎంత గౌరవం ఉంటుందో తెలిసచ్చేలా గుర్తుచేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.విశ్వంలో గురువుల త్యాగం గొప్పదని, స్వయం పరిపాలన దినోత్సవం లో జిల్లా కలెక్టర్ గ జి స్వాతి అను నన్ను ఎంపిక చేసి సమాజంలో ఎదుగుదలకు ఈ బాధ్యత ఒక్కరోజు దక్కిన గౌరవం జీవితంలో మర్చిపోలేను అన్నారు. వివిధ హోదాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి చూపిన మార్గంలో నడిచి సమాజంలో గౌరవపదమైన వృత్తిలో చేరే విధంగా మాకు ఎంతో నేర్పారని వారు అందించిన సేవలు జీవితంలో మర్చిపోలేమన్నారు. మండల విద్యాధికారిగా పి.సాయి శ్రీమంత్ రెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా జి.జశ్వంత్ తమ యొక్క విధులను నిర్వహించి తమ యొక్క ప్రతిభని చాటుకున్నారు కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మరియు పాఠశాల అధ్యాపక బృందం పర్యవేక్షించడం జరిగింది అదేవిధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

# పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ డొమెస్టిక్ సిలిండర్లు

**-హోటళ్లలో డొమెస్టిక్ సిలిండర్ల వాడకం,18 సిలిండర్లు సీజ్-తూప్రాన్ సిఐ రంగా కృష్ణ**



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మార్చి 13:** తూప్రాన్ పట్టణంలో హోటళ్లు మరియు దాబాలలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగిస్తున్నట్లు సమాచారం రావడంతో తూప్రాన్ సిఐ రంగా కృష్ణ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో సీఐతో పాటు తూప్రాన్ తహసిల్దార్ చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొని పలు హోటళ్లు, దాబాలను పరిశీలించారు. తనిఖీల సమయంలో డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపార అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు గుర్తించి మొత్తం 18 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.సీజ్ చేసిన సిలిండర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి రసీదు తీసుకున్నారు.ఈ ఘటనపై సంబంధిత చట్టాల ప్రకారం 6ఎ సెక్షన్ కింద కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు సిఐ రంగాకృష్ణ తెలిపారు.

# శివ్వంపేట మండలంలో గృహ అవసర గ్యాస్‌కు ఎటువంటి కొరత లేదు

**- తహశీల్దార్ శ్రీనివాస్ చారి**

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 13::** శివ్వంపేట మండల ప్రజలకు తహశీల్దార్ శ్రీనివాస్ చారి ముఖ్యమైన ప్రకటన విడుదల చేశారు.మండలంలో గృహ అవసరాలకు ఉపయోగించే ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లకు ఎటువంటి కొరత లేదని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుతానికి గ్యాస్ సరఫరా సాధారణంగానే కొనసాగుతుండగా,ముఖ్యుందు అవసరాలకు సరిపడే గ్యాస్ సిలిండర్లు కూడా తగినంతగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఇటీవల సోషల్ మీడియాలో గ్యాస్ కొరత ఉందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఆ వార్తలను నమ్మి ఆందోళన చెందవద్దని తహశీల్దార్ సూచించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు ప్రజల్లో భయాందోళనలు కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు.మండలంలోని గ్యాస్ ఏజెన్సీల వద్ద సరిపడా సిలిండర్లు నిల్వలో ఉన్నాయని,ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు గురికాకుండా తమ అవసరాలకు అనుగుణంగా సాధారణంగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని తహశీల్దార్ తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా,ఎవరైనా తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేస్తే వాటిని పట్టించుకోకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.వారి వెంట మండల అధికారులు సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా లక్ష్మీనరసింహస్వామి బోనాల పండుగ



**అల్లాదుర్గం మార్చి 13 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం.. అల్లాదుర్గం మండల పరిధిలోని బహిరీన్ దిబ్బ గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శుక్రవారం భక్తులు బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు బోనాలు గ్రామ పురవీధుల గుండా డప్పు చప్పుళ్ళు, మంగళ వాయిద్యాలు, భజనలతో లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి చేరుకొని స్వామివారికి ఐదు ప్రదక్షిణలు చేసి స్వామివారికి బోనాల మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల పండుగను తిలకించడానికి గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ

**సంగారెడ్డి, మార్చి 13: ప్రజా జ్యోతి:** సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో ఎస్ఐఆర్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా మ్యాపింగ్ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని అన్నారు. సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు. ఒకే వ్యక్తి పేరుతో రెండు చోట్ల ఓటు నమోదు కాకుండా జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. రాజకీయ పార్టీల ద్వారా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించడంతో పాటు బీఎల్ఓలకు ఐడీ కార్డులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. మరణించిన ఓటర్ల వివరాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.సంగారెడ్డి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ... జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ సవరణ ప్రక్రియలో మంచి పురోగతి సాధిస్తున్నామని, ఇదే ఉత్సాహంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అధికారులకు సూచించారు. డీఎస్ఈ పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సూపర్వైజర్లు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని, మండల స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, ఆర్డీఓ రాజేందర్, ఈఆర్ఓ పటాన్ చెరువు అంబదాస్ రాజేశ్వర్, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల పాలిట వరం ఇందిరమ్మ ఇల్లు

**అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కృషి చేస్తాం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పర్వీన్ సుల్తానా చోటు మియా**



**రేగోడు ప్రజా జ్యోతి (మార్చి 13):** రేగోడ్ గ్రామపంచాయతీ పరిధి లోని ఇందిరమ్మగృహప్రవేశంలో రేగోడు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పర్వీన్ సుల్తానా చోటు మియ మాజీ ఎంపీటీసీ మన్నె నరేందర్ మాజీ సర్పంచ్ మన్నే విజయభాస్కర్ వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాటిల్ పాల్గొని మాలన్ బి యొక్క ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ప్రారంభించడం జరిగింది . రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా అర్హులైన లబ్ధిదారులందరికీ రెండో విడతలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు చేరేలా ప్రణాళికలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొండాపురం హేమలత, మున్నూరు బుజ్జమ్మ, దుద్దాల మల్లికార్జున్, రాయిపల్లి యాదయ్య, వార్డు మెంబర్ గొల్ల భాస్కర్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిదిరే కృష్ణ, కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు దుద్యాలశివకుమార్, షఫీ, మతిన్, కల్లేటి వినయ్ కుమార్ ,రేగోడు గ్రామపంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్ , పట్లోళ్ల హరీష్, మోచి మోహన్, రమేష్,

## శ్రీ వేద పాఠశాల ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం: బి.అఖిల్

**సిర్గాపూర్ మార్చ్ 13(ప్రజాజ్యోతి):**
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని శ్రీ వేద పాఠశాలలో శుక్రవారం నాడు "విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ" అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించారు. శ్రీ వేద పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. అఖీల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం సాధారణంగా కొంత మంది విద్యార్థులను ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి వారికి పాఠాలు బోధించే అవకాశం ఇచ్చాము, వారు బ్లాక్ బోర్డ్ వద్ద నిలబడి తమ సహ విద్యార్థులకు పాఠాలను వివరంగా చెప్పడం ద్వారా ఉపాధ్యాయుల పాత్రను అనుభవిస్తారు. విద్యార్థులకు ఉపాధ్యాయుల కష్టం, బాధ్యతలు ఎంత గొప్పవో అర్థమవుతుంది. ఒక తరగతిని సక్రమంగా నిర్వహించడం, అందరికీ అర్థమయ్యేలా బోధించడం ఎంత కష్టమో వారు గ్రహిస్తారు. అలాగే విద్యార్థులలో మాట్లాడే నైపుణ్యం, నాయకత్వ గుణాలు, ఆత్మ విశ్వాసం కూడా పెరుగుతాయి. విద్యార్థులు చదువుని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ అనే కార్యక్రమం విద్యార్థులకు మంచి అనుభవాన్ని ఇస్తుంది. ఇది ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని పెంచడమే కాకుండా విద్యార్థులలో బాధ్యతా భావాన్ని పెంపొందిస్తుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు డిఈవోగా ఇబాదుల్ రహ్మాన్, ఎంఈవో నీవేద్ కుమార్ మాట్లాడుతూ...ఇంత గొప్ప అవకాశం కల్పించినటువంటి మా ప్రధానోపాధ్యాయురాలికి ఉపాధ్యాయులందరికీ శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నామన్నారు. 16 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థుల బోధనను చూసి ఉపాధ్యాయబృందం సంతోషపడ్డారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్య యొక్క గొప్పతనం గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. ప్రతి విద్యార్థి దేశానికి, రాష్ట్రానికి పుట్టి పెరిగిన ప్రాంతానికి అమ్మ నాన్నలకు మంచి పేరు తేవాలన్నారు. చదువులో రాణించాలంటే కృషితో, పట్టుదలగా చదవాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు విద్య గొప్పతనం గురించి చెబుతూ, ఈరోజు పిల్లలు ఉపాధ్యాయులు అయినటువంటి వేళ చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులుగా, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, కలెక్టర్లుగా తయారు చేసి నవ సమాజ నిర్మాణానికి వారిని పంపే గురువు బాధ్యత ఒక ఉపాధ్యాయుని పైనే ఉంటుంది అన్నారు. అలాంటి వృత్తిలో ఉన్నందుకు గర్వపడుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## చేగుంటలో పేకాటపై పోలీసుల దాడి

**పేకాట ఆడుతున్న ఆరుగురి పై కేసు నమోదు,**

**రూ.57,830నగదు, 3 ఫోన్లు స్వాధీనం**

**మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు**

**మెదక్ (ప్రజాజ్యోతి ):** చేగుంట మండలం బోనాల గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.57,830 నగదు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మడుగుల అరుణ్, కేదారి చంద్రం, చిట్టం వెంకటేష్, పరా ప్రవీణ్, గోపాటి పెంటయ్య, మచ్చు శ్రీకాంత్‌లను పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ దాడి నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఘటనపై చేగుంట పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి అక్రమ చర్యల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత ఇలాంటి చెడు మార్గాలకు దూరంగా ఉండాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు తెలియజేయాలని ప్రజలను కోరారు.




## తూప్రాన్‌లో ఘనంగా మల్లన్న జాతర బ్రహ్మోత్సవాలు

**సోమవారం నుంచి వైభవంగా వేడుకలు**



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మార్చి 13:**
మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని స్వయంభువుగా వెలసిన శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో మల్లన్న జాతర బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. యాదవ సంఘం నాయకుడు తుమ్మెట శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.జాతర ప్రారంభానికి ముందు ఆదివారం పవిత్ర గంగానదికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి గంగాజలాన్ని తీసుకువచ్చి ఆలయంలో సంప్రోక్షణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తి పరవశంతో నిండిపోనుంది.జాతర కార్యక్రమాల్లో భాగంగా సోమవారం శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. అనంతరం మంగళవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవం ఘనంగా జరగనుంది.భక్తుల కోసం తీర్థప్రసాదాల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ జాతరలో ఒగ్గు పూజారులు సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అలంకరించి భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కలిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వేడుకలకు యాదవ సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, పట్టణ ప్రజలు మరియు భక్తులు భారీగా హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని తుమ్మెట శ్రీనివాస్ యాదవ్ కోరారు.మల్లన్న జాతర సందర్భంగా తూప్రాన్ పట్టణం మొత్తం భక్తి ఉత్సాహంతో కళకళలాడనుందని, వేలాది మంది భక్తులు ఆలయానికి తరలి వచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

## పది పరీక్షలకు అధికారుల ప్రత్యేక ఏర్పాట్లు

**-పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు హాల్ టికెట్ నెంబర్ల కేటాయింపు**

**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చి 13:**
రాబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని వెల్దుర్తి మండలంలోని పరీక్ష కేంద్రాల్లో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు హాల్ టికెట్ నెంబర్ల కేటాయింపు ప్రక్రియను పర్యవేక్షిస్తూ అధికారులు పనులు చేపట్టారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూర్లో చీఫ్ సూపరింటెండెంట్ బి సాంబయ్య, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ సిద్ధ రామ గౌడ్ విద్యార్థులకు హాల్ టికెట్ నెంబర్లను కేటాయించారు.అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తిలో చీఫ్ సూపరింటెండెంట్ నాలా చెరువు రమా గౌడ్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ సంతోష్ కుమార్ విద్యార్థులకు హాల్ టికెట్ నెంబర్ల కేటాయింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ప్రక్రియను మండల విద్యాధికారి కె బుచ్చనాయక్ పరిశీలిస్తూ పరీక్షలు పారదర్శకంగా మరియు సజావుగా జరిగేలా అవసరమైన సూచనలు చేశారు.



## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**ఎస్ఐ శంకర్**




**అల్లాదుర్గం మార్చి 13 (ప్రజాజ్యోతి):**
అల్లాదుర్గం.. వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్సై శంకర్ తెలిపారు. 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా మండల పరిధిలోని ఐబి చౌరస్తాలో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలు, డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎన్నో అనార్థాలు జరిగే ఆస్కారం ఉందని , కుటుంబాలు రోడ్డున పడతాయని మద్యం సేవించరాదని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలని కోరారు. రద్దీ ప్రదేశాలలో ఫోన్లు, విలువైన వస్తువులను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. వాహనదారులు రాంగ్ రూట్లో ప్రయాణించరాదని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్, సాయిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ తండా పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి:**
శివ్వంపేట మండల పరిధిలోని శంకర్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఒక రోజు పాటు ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి తమ నాయకత్వ ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల వాతావరణం ఒక్కరోజు పండుగలా మారిపోయింది. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను పోషిస్తూ తరగతుల్లో పాఠాలు బోధించి తోటివిద్యార్థులనుఆకట్టుకున్నారు. దీక్షిత,వైష్ణవి,సింధుజ,లోకేష్,నవీన్‌కుమార్,శ్రీకాంత్‌లుఉపాధ్యాయులుగావ్యవహరించగా,శ్రీదేవి, శాన్వికలుఅంగన్వాడీటీచర్లపాత్రలనునిర్వహించారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు పాఠ్యాంశాలను స్పష్టంగా మరియు సృజనాత్మకంగా వివరించడంతో పాటు తరగతుల్లో క్రమశిక్షణను పాటించేందుకుకృషిచేశారు. వారి బోధనా నైపుణ్యం,ఆత్మవిశ్వాసం అందరినీఆకట్టుకుంది. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు,బాధ్యతా భావం మరియు సమన్వయ నైపుణ్యాలను పెంపొందించేందుకు



ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత స్థానాలనుఅధిరోహించేందుకుప్రేరణనిస్తాయనిప్రధానోపాధ్యాయురాలు రేణుక మాల, అంగన్వాడీ టీచర్ విజయ పేర్కొన్నారు.

# ఘనంగా వనదుర్గ పెద్దమ్మ బోనాల ఊరేగింపు

**ప్రతి సంవత్సరం ముదిరాజుల ఇలవేలుపు జాతర**

**పేట పెద్దమ్మ తల్లినీ దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



**, ప్రజా జ్యోతి రామాయంపేట మార్చి 13:**
ముదిరాజుల ఇలవేల్పు వనదుర్గగా పెద్దమ్మగా కొలుచుకుని అమ్మవారి మహోత్సవాలు ప్రతి సంవత్సరం రామాయంపేట పట్టణంలో ఉగాదికి ముందు కొనసాగుతాయి ఈ కార్యక్రమంలో మొదటి రోజు అమ్మవారికి ప్రతి ఇంటి నుండి బోనం తో పాటు ప్రదక్షిణాలు నిర్వహిస్తారు అనంతరం రాత్రి అక్కడే గుడి వద్ద బోనాలను ఉంచి ఆ రాత్రి పెద్దమ్మ ఒగ్గు కథ జరుగుతుంది మర్నాడు సాయంత్రం కొటారు బండ్లతో బయలుదేరి బోనాలు తిరిగి తమ ఇళ్లకు తీసుకురావడం జరుగుతుంది ఇలా రెండు రోజులు అమ్మవారికి కళ్యాణము బోనము మరియు బండ్లతో ఊరేగింపులు నిర్వహిస్తారు. రామాయంపేటలో ఈ కార్యక్రమానికి ముదిరాజులు పెద్ద ఎత్తున తమ బంధుమిత్రులతో అమ్మవారి జాతర కొనసాగిస్తారు .ఈ కార్యక్రమానికి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై అమ్మవారికి భక్తితో పూజలు నిర్వహించారు పూజారులు కుల పెద్ద మనుషులు స్వాగతించి శాలువాతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపాలిటీ చైర్పర్సన్ బెజవాడ లావణ్య నాగరాజు వైస్ చైర్మన్ పోచమ్మ నవనీత గణేష్ తో పాటు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు మామిండ్ల ఆంజనేయులు గౌడ్ మాజీ జెడ్పిటిసి షరాఫ్ యాదగిరి జిల్లా ముదిరాజ్ అధ్యక్షుడు మానుగల రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందు ఏర్పాట్లను పరిశీలించిన తూర్పు భరత్ సాయి రెడ్డి

**ఈనెల 15న జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు**

**సంగారెడ్డి పట్టణంలోని మిలాద్ గ్రౌండ్ లో ఇఫ్తార్ విందు**





టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 15న ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించనున్నారు. సంగారెడ్డి పట్టణంలోని మిలాద్ మైదానం వేదికగా ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. జగ్గారెడ్డి కుమారుడు తూర్పు భరత్ సాయిరెడ్డి మిలాద్ మైదానం వద్దకు వచ్చారు. ఇఫ్తార్ విందుకోసం జరుగుతున్న ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షఫీ హఫీజ్ తో కలిసి ఇఫ్తార్ విందుకోసం కొనసాగుతున్న పనులను చూశారు. వేల సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరుకానుండటంతో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్నారు. ఈసారి కూడా భారీ స్థాయిలో ఇఫ్తార్ విందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి ఇప్పటికే దాదాపుగా పనులు పూర్తికావొచ్చాయి. ఈ పనులన్నింటినీ భరత్ సాయి రెడ్డి దగ్గర ఉండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నేతలు బబ్బు, తాహేర్, ఆరిఫ్, మొయిజ్, నవాజ్, ఫయాజ్, ఆమీన్, ఫైజ్, నదీమ్, బాబా, అన్వర్, కౌసర్, షఫీ, యాదుల్ల, యావర్, అఫ్సర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు తోడునీడగా గుబ్బపు మచ్చేందర్ సేవలు

**చాకలి సాయిలు కుటుంబానికి అండ** **నారాయణఖేడ్ మార్చి 13( ప్రజా జ్యోతి ):** సంగారెడ్డి జిల్లామనూర్ మండలం బోరంచ గ్రామంలో చాకలి సాయిలు మరణించిన విషయం తెలుసుకొన్న లి జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుబ్బపు మచ్చేందర్ ఆదేశాల మేరకు సాయిలు కుటుంబానికి పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందించి అన్నివేళలా అండగా ఉంటామని ధైర్యాన్నిచ్చిన జీఎంఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు ఈ కార్యక్రమంలో జి యం ఆర్ టీం సభ్యులు బోరంచ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సిందోల్ సంగారెడ్డి,మోట్లకుంట నర్సింలు, కొంగరి రవీందర్ రెడ్డి,చాకలి సాయిలు,చాకలి సత్యన,పుట్టి శివన్న,చిట్టికింది సుబ్బన్న,పుట్టి విట్టల్, పాలడుగు రాములు,ఎర్ర శ్రీశైలం,గొల్ల పాపని గోపాల్,అంజి రెడ్డి,దేవునూరి మాణిక్యప్పా,మ్యాతిరి మల్లన్న, గుడిమే విట్టల్,మొట్లాకుంట లింగం,బాధర్గమ లింగం తదితరులు పాల్గొన్నారు.



# పదో తరగతి విద్యార్థులకు ఉచిత పరీక్ష ప్యాడ్స్, పెన్నుల పంపిణీ

**ఎద్దులపల్లి ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ప్రోత్సాహం**



**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చి 13:**
పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో బండపోసాని పల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఎద్దులపల్లి ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఉచితంగా పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, పరీక్ష కేంద్రానికి సమయానికి ముందే చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే విద్య విషయంలో అవసరమైన సహాయం అందించడానికి తాను ఎప్పుడూ ముందుంటానని తెలిపారు

# విద్యార్థుల భవిష్యత్తుకు వేం కుటుంబం మద్దతు

**కేసముద్రం, మార్చి 13(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల భవిష్యత్తు కోసం వేం కుటుంబం ఆదర్శంగా నిలిచింది. వేం పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థం ఆయన మనవళ్లు వేం అర్ణవ్ కృష్ణ రెడ్డి, అవ్యాన్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రూ. 10 వేల విరాళం అందించారు. ఈ విరాళం ద్వారా గత రెండు నెలలుగా ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 10వ తరగతి ప్రత్యేక తరగతులు లో విద్యార్థులకు ప్రతి రోజు స్నాక్స్, పరీక్షలకు అవసరమైన ప్యాడ్లు, పెన్నులు వంటి విద్యా సామగ్రి అందజేశారు . ఈ సహాయం విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం కావడంలో మేలు చేస్తోంది మరియు వారి చదువులో ఆసక్తిని పెంచుతోంది. అని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. అని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు విద్యార్థులు ఈ సహాయం వల్ల మరింత ఉత్సాహంగా చదువుతున్నారు. పరీక్షలకు అవసరమైన సామగ్రి అందినందున, వారు భయంకరంగా భావించకుండానే సులభంగా సన్నద్ధం అవుతున్నారు."ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులు కూడా తమ ఆనందాన్ని, కృతజ్ఞతను వ్యక్తం చేశారు. వారు చెప్పారు ఇలాంటి మద్దతు వల్ల మనం చదువులో మరింత ఫోకస్ అవుతాం. భవిష్యత్తుకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంది."గ్రామస్థుల, ఉపాధ్యాయుల అభినందనలువిద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధి కోసం ముందుకు వచ్చి చేసిన వేం కుటుంబ సేవను గ్రామస్థులు, ఉపాధ్యాయులు ప్రశంసించారు.